క్లుప్తంగా

యోగాతో శరీరానికి కావాల్సిన శక్తి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: ప్రతి రోజు యోగా సాధన చేయడం ద్వారా శరీరానికి కావాల్సిన శక్తి వస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పతంజలి యోగా సమితి వ్యవస్థాపకుడు శశిధర్ ఆధ్వర్యంలో ఆదివారం షాద్‌నగర్‌లో జనజాగరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. యోగా, ఆసనాల సాధనతో మనిషి ఆరోగ్యంగా జీవిస్తాడని అన్నారు. యోగా సాధనతో రోగాలు నయమవుతాయని చెప్పారు. అలాగే, అలసట తగ్గడంతో పాటు ఉత్సాహంగా ఉంటారని అన్నారు. ఫలితంగా రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, రామయ్య, అందెబాబయ్య, న్యాయవాది జగన్‌మోహన్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, వంశీకృష్ణ, అశోక్, మల్చలం మురళీ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీరు

ఎంపీపీ శోభ



మాట్లాడుతున్న ఎంపీపీ శోభ

కొత్తూరు: మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి నీటి సరఫరా జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీపీ శోభ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఇన్ముల్‌నర్వలో ఆదివారం నిర్వహించిన నీళ్ల పండగ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల పాలనలో తాగునీటి కోసం ప్రతి వేసవిలో కుళాయిల వద్ద మహిళలు కొట్టుకునే పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం నీళ్ల కోసం బయటకు రాకుండా ఇంట్లోనే పట్టుకునేలా వసతులు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్నిచోట్లకు స్వచ్ఛమైన నీటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కవిత, ఉప సర్పంచ్ శ్రీరాములుయాదవ్ పాల్గొన్నారు.

సమాజ శాంతి కోసమే హోమాలు



హోమంలో పాల్గొన్న గ్రామస్తులు

కొందుర్గు: హోమాలు నిర్వహించడం వల్ల సమాజ శాంతి చేకూరుతుందని పూజారి రాజేశ్వరస్వామి అన్నారు. మండలంలోని చెక్కలోనిగూడలో ఆదివారం శాంతి హోమం నిర్వహించారు. అంతకు ముందు గ్రామదేవతలుగా పూజలు అందుకుంటున్న మైసమ్మ, పోచమ్మ దేవతలతో పాటు నాబిశిలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర స్వామి మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు. దైవభక్తితో ముక్తి లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు వేణుగోపాల్, జంగయ్య, నర్సింలు, జనార్దన్, మల్లేష్, రాములు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పేదలకు ఉచిత వైద్యశిబిరం



వైద్య శిబిరం నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులు

షాబాద్: పేదలకు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అచ్యుత్‌రావు అన్నారు. ఆదివారం శ్రీ రామదూత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైతాబాద్‌లోని నీలం కాంపౌండ్ నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ రామదూత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అనేక సేవా కార్యక్రమాలను, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. అనంతరం పేదలకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కాలేశ్వరరెడ్డి, కోటి, యజ్ఞేశ్వర్, గ్రామస్తులు తదతరులున్నారు.

హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలి

కొత్తూరు: ప్రమాదాలకు నిలయంగా మారిన కొత్తూరులోని జాతీయ రహదారి పెంజర్ల కూడలి వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసేలా ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగరాజుచారి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. కూడలిలో లైట్లులేని కారణంగా రాత్రి వేళల్లో వాహనదారులు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. అధికారులు స్పందించి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు

తెలంగాణ భగీరథుడు కేసీఆర్

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



షాద్‌నగర్‌రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్‌రూరల్: మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికీ కృష్ణా నీటిని తీసుకువచ్చిన కేసీఆర్ తెలంగాణ భగీరథుడయ్యారని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం శివారులోని మిషన్ భగీరథ ప్లాంటు(నీటి శుద్ధి కేంద్రం) వద్ద మంచినీళ్ల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆడపడుచులు నీళ్లకోసం బయటకు వెళ్లొద్దని సీఎం కేసీఆర్ కోట్ల రూపాయాలు ఖర్చు చేసి ఇంటింటికి మంచి నీటిని సరఫరా చేశారని అన్నారు. నియోజకవర్గంలో మిషన్ భగీరథకు రూ 433.70 కోట్ల నిధులను ఖర్చు చేయడం జరిగిందని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం నీటి సమస్యను తీర్చలేక పోయిందని వివరించారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి వెంకట్, సర్పంచ్ నర్సింలు, జెడ్పీవైస్ చైర్మన్ గణేష్, స్త్రీ శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ విశాల, జెడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, ఎమ్మె శ్రీలత, ఎంపీపీ ఖాజాఇద్రీస్‌అహ్మద్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్.నటరాజ్, మిషన్ భగీరథ డీఈ పద్మలత, ఎంపీడీఓ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ శుద్ధమైన మంచి నీరు: ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: మిషన్ భగీరథ పథకంతో ప్రతీ ఇంటికి శుద్ధమైన మంచి నీటిని సరఫరా చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మంచి నీళ్ల పండుగ ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ర్యాలీ నిర్వహించి, ప్రజలకు మిషన్ భగీరథ నీటిపై అవగాహన కల్పించారు. మిషన్‌భగీరథ, పలు శాఖల అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. గతంలో మంచి నీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడేవారిని చెప్పారు. ప్రస్తుతం ప్రతీ మారుమూల గ్రామాల్లోని ఇంటింటికి నల్లా ద్వారా నీటిని అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. మిషన్ భగీరథ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ జల్ పథకం పేరుతో అమలు చేస్తుండడం రాష్ట్రానికి ఎంతో గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, జెడ్పీటీసీ మాలతి, సర్పంచ్ శైలజ, వైస్ ఎంపీపీ శివ ప్రసాద్, ఆర్డీఓ వేణుమాధవ్, మిషన్ భగీరథ ఏఈ గీత స్రవంతి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ రాజ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు పాలొన్నారు.

తాగునీటి కష్టాలు దూరం

షాబాద్: మిషన్ భగీరథ పథకంతో తాగునీటి కష్టాలు దూరమయ్యాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అంతారం మిషన్ భగీరథ ప్రాజెక్టు వద్ద మంచినీళ్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అప్పట్లో సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లానీరు అందించారని తెలిపారు. దానిని స్ఫూర్తిగా తీసుకుని నేడు రాష్ట్రవ్యాప్తంగా నల్లా నీటిని అందించి ఆడబిడ్డల తాగు నీటి కష్టాలను దూరం చేశారన్నారు. గత పాలకుల హయాంలో ఎండకాలం వచ్చిందంటే సర్పంచులు అనేక ఇబ్బందులు పడేవారు. ఎన్ని డబ్బులు ఖర్చు చేసి బోర్లు వేసిన చుక్క నీరు వచ్చేవి కాదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఇంటికి తాగు నీరు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీఓ వేణుమాధవ్‌రావు, ఎంపీపీలు కోట్ల ప్రశాంతిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నక్షత్రం, జెడ్పీటీసీ గోవిందమ్మ, మున్సిపాల్ చైర్మన్ విజయలక్ష్మి, ఎంపీడీఓలు అనురాధ, వెంకటయ్య, సంధ్య, తహసీల్దార్ సైదులుగౌడ్, మిషన్ భగీరథ ఏఈ శారద తదితరులున్నారు.

మంచినీళ్ల పండుగకు తరలిన ప్రజలు

కేశంపేట: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం వద్ద నిర్వహించిన మంచినీళ్ల పండుగకు సర్పంచ్ తలసాని వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు తరలివెళ్లారు. మంచినీటి అవశ్యకతను వివరిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జల ప్రతిజ్ఞ చేసి బస్సులో గ్రామస్తులు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, ఏఈ (ఆర్‌డబ్ల్యూఎస్) నాగమణి, దశరథం, యాదయ్య, జావేద్ పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

కొందుర్గు: తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ఎంపీపీ సన్నల్లి యాదమ్మ సూచించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని వీరన్నపేటలో నీళ్ల పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ యాదమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వం సరఫరా చేస్తున్న భగీరథ నీటిని పరిశుభ్రంగా అందించేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఎక్కడ పైపులైన్ లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఆమె సూచించారు. సర్పంచ్ కుబ్రాబీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జయశ్రీ, గ్రామస్తులు యాదగిరి, సలీమ్, గౌస్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా మంచినీళ్ల పండుగ

మొయినాబాద్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచి నీళ్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని చిలుకూరు, పెద్దమంగళారం, మొయినాబాద్, సురంగల్, శ్రీరాంనగర్, వెంకటాపూర్, నాగిరెడ్డిగూడ, ఎలుకగూడ, కుత్బుద్దీన్‌గూడ, మేడిపల్లి, రెడ్డిపల్లి, మోత్కుపల్లి, అప్పోజీగూడ తదితర గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. రాష్ట్రం వచ్చాక మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీళ్లు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌ది అని పలువురు సర్పంచ్‌లు కొనియాడారు. ర్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, అధికారులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

హామీని నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్

శంకర్‌పల్లి: మిషన్ భగీరథ పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని శంకర్‌పల్లి ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని మహారాజపేట్‌లో మంచినీటి పండుగను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పథకంతో రాష్ట్రంలో మంచి నీటి సమస్యలు తీరిందన్నారు. గతంలో మహిళలు నీటి కోసం బిందెలు పట్టుకొని బయటకు వచ్చేవారని, ప్రస్తుతం ప్రతి ఇంటికి నల్లా ద్వారా నీటిని అందించడం జరుగుతున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకయ్యగౌడ్, జడ్పీటీసీ గోవిందమ్మ, పీఏసీఎస్ చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాపారావు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలు భేష్

కేశంపేట: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని స్త్రీ,శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం తెలంగాణ మంచినీళ్ల పండుగను నిర్వహించారు. కార్యక్రమం మండలంలో అన్ని గ్రామాల్లో నిర్వహించగా మండల కేంద్రంలో స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాంద్ర విశాల శ్రావణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మంచినీటి ట్యాంక్ వద్ద ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మె మాట్లాడుతూ... మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన మంచినీటిని అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఎషన్ భగీరథ పథకం పేరు హర్ ఘర్ జల్ పథకంతో పేరు మర్చి అమలు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలసాని వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ రవిచంద్రకుమార్ రెడ్డి, ఏఈ (ఆర్‌డబ్ల్యూఎస్) నాగమణి, దశరథం, జావీద్, కృష్ణయ్య, పెంటమ్మ పాల్గొన్నారు.



కొందుర్గు: నీటి పండుగలో పాల్గొన్న నాయకులు, అధికారులు



భగీరథ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



జలదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విశాల

సాగు నీరందించడంలో ప్రభుత్వం విఫలం

వైఎస్సార్‌టీపీ నేత ఎండీ ఇబ్రహీం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

షాద్‌నగర్: బీడు భూములకు సాగునీరందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎండీ ఇబ్రహీం అన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన జలగోస కవి సభ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించాల్సిందేనని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మిస్తామని సీఎం కేసీఆర్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారని విమర్శించారు. ఇచ్చిన హామీ నెరవేర్చేంత వరకు పోరాటం ఆపేది లేదని చెప్పారు. బీడు భూములకు సాగునీటి అందించడంలో రైతాంగానికి ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. 22న షాద్‌నగర్‌లో ప్రజా సంఘాల ఆధర్యంలో సాయంత్రం 4గంటలకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ జలగోస కవి సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, అర్జునప్ప, రవీంద్రనాథ్, శివారెడ్డి, నర్సింలు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాల కోసం క్యూ



క్యూలో నిలబడిన లబ్ధిదారులు

కేశంపేట: ఆదాయ, కుల ధ్రువపత్రాల కోసం ఆదివారం కూడా ప్రజలు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట క్యూలో నిలబడ్డారు. బీసీ లోన్ల కోసం నేడే చివరి రోజు కావడంతో మండల తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది కుల, ఆదాయ పత్రాలను ఆన్‌లైన్ చేసేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న వివిధ గ్రామాల నుంచి లబ్ధిదారులు అధిక సంఖ్యాలో అక్కడి వెళ్లారు. వీరిని నిలువరించేందుకు పోలీసులు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినా లబ్ధిదారులు ఆన్‌లైన్ వర్క్ చేస్తున్న సిబ్బందిపై ఎగబడటంతో గత్యంతరం లేక వారు కార్యాలయాన్ని మూసి ఇంటికి వెళ్లారు. గత మూడు రోజులుగా ఆన్‌లైన్ సమస్య కారణంగా ధ్రువపత్రాల పనులు నిలిచిపోయాయి. ప్రభుత్వం బీసీ లోన్ల కోసం దరఖాస్తు చేసుకునే గడువును పొడగించాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

షాద్‌నగర్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఎస్ఈఆర్‌టీ, విల్ టు కెన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ వారు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఆంగ్ల మాధ్యమంపై రామేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ప్రైవేట్‌కు దీటుగా తీర్చిద్దిదాలన్నారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులకు శిక్షణా తరగుతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారిపోతాయి. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రామేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఆంగ్లంలో కూడా అనర్గళంగా మాట్లాడే విధంగా చేయడమే తమ సంస్థ లక్ష్యమని అన్నారు. అలాగే, ప్రతి రోజు ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సందర్భంగా ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా పోటీ చేస్తా: కేఎస్ రత్నం



మహిళలతో మాట్లాడుతున్న కేఎస్ రత్నం

చేవెళ్ల: ఈ సారి ఎన్నికల్లో తప్పనిసరిగా ఎమ్మెల్యేగా పోటీలో ఉంటానని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కేఎస్ రత్నం అన్నారు. మండలంలోని దేవరంపల్లి, రేగడి ఘనాపూర్ గ్రామాల్లో ఆదివారం ×పల్లె పల్లెకు రత్నం× కార్యక్రమం చేపట్టాడు. ఆయా గ్రామాల్లో తిరిగి ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నానని.. తనకే టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలు మారుతున్నానని ప్రచారం చేస్తున్నారని.. ఇప్పటి వరకు పార్టీలు మారని నాయకులు ఎవరున్నారో చూపించాలని ప్రశ్నించారు. చేవెళ్ల ప్రజలకు సేవ చేయాలనే రాజకీయాల్లోకి వచ్చానని.. కడదాక చేవెళ్ల ప్రజలకే సేవచేస్తానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని గణనీయమైన అభివృద్ధి చేశారన్నారు. అందరికీ అడిగే హక్కు ఉందని.. అందులో భాగంగానే నేను కూడా ప్రజల వద్దకు వచ్చి ఓటు అడుగుతున్నానన్నారు. కొన్ని రోజులుగా చేపడుతున్న పల్లె పల్లెకు రత్నం కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తుందని.. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు లింగం, హన్మంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, రఘువీర్‌రెడ్డి, రాంచంద్రయ్యగౌడ్, నర్సింలు, మాణిక్యరెడ్డి, రవీందర్, విష్ణువర్ధన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

శంకర్‌పల్లి: శంకర్‌పల్లిలోని కొండకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో 2003-04లో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. 20సంవత్సరాల తరువాత కలిసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా శాలువాతో సన్మానించి షీల్డులను అందజేశారు. 20 సంవత్సరాల తరువాత అందరు కలువడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘునందన్‌రెడ్డి, అరుణ, బుచ్చయ్య, భూపాల్‌రెడ్డి, హరికృష్ణ, సుజాత, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

మొయినాబాద్‌రూరల్: పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం మండలంలోని మొయినాబాద్‌లో ఎంఆర్‌సీహెచ్ పాఠశాలలో 1997-98 పదవ తరగతి చదివిన విద్యార్థులు దాదాపు 60 మంది ఏకమై మండలంలోని అజీజ్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో గల అల్లం శ్రీనివాస్‌రెడ్డి ఫామ్‌హౌజ్‌లో సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్‌ను పూర్వ విద్యార్థులు రోజంతా గడుపుతూ ఘనంగా నిర్వహించుకున్నారు. 25 సంవత్సరాల తరువాత ఏకమై కలుసుకోవడంతో అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పాటలు పాడుతూ ఆడుతూ సిల్వర్ జూబ్లీ సంబరాన్ని వైభవంగా చేసుకొని విచ్చేసిన విద్యార్థులందరికి షీల్డ్ మెమొంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లక్ష్మణ్‌యాదవ్, ధన్‌రాజ్, నరేందర్, సురేష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల బీసీ కమిటీ ఎన్నిక



నియామక పత్రం ఇస్తున్న శంకర్

షాద్‌నగర్: కాంగ్రెస్‌పార్టీ ఫరూఖ్‌నగర్ మండల బీసీ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బసప్ప, ఉపాధ్యక్షుడిగా ముకుందం, జగన్నాథం, సత్యం పూజారి, రాములు, ప్రధాన కార్యదర్శిగా చీర అంజయ్య, కార్యదర్శులుగా యాదయ్య, రవికుమార్, శివశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చంద్రకాంత్, కోశాధికారులుగా బాల్‌రాజ్, యాదయ్య, సలహాదారులుగా గున్న వెంకటేష్, భూపాల్‌యాదవ్, కుమ్మరి చిన్న రాములు, సింగారం యాదయ్య, చెన్నయ్య, రాజులను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్, జగదీశ్వరప్ప, కృష్ణారెడ్డి, రఘు, సుదర్శన్, నాగి సాయిలు, అందెమోహన్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

'ప్రైవేట్' దోపిడీని అరికట్టాలి

శంకర్‌పల్లి: మండలంలోని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం ఇష్టానుసారంగా డబ్బులను దండుకుంటున్నారని శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బద్దం శంభారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఇటీవల కాలంలో పెద్ద పెద్ద ఆస్పత్రులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైద్యం కోసం ఆస్పత్రులకు వెళ్లే పేద ప్రజల నుంచి ముక్కు పిండి డబ్బులను వసూలు చేయడం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పాటి వైద్యానికి వెళ్లినా అవసరలేని పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించడం జరుగుతుదన్నారు. ప్రమాదాలకు గురైన వారు వెళ్తే చాలు లక్షల్లో ఫీజుల ను వసూలు చేయడం జరుగుతుందని వాపోయారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మొయినాబాద్: మండలంలోని అజీజ్‌నగర్, మొయినాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా ఉండదని మండల విద్యుత్ ఏఈ బానోతు హమునాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా చిలుకూరు, హిమాయత్‌నగర్, అజీజ్‌నగర్, ఎనికేపల్లి, సురభి ఎన్‌క్లేవ్, పద్మావతి కాలనీ, జేబీఐటీ కళాశాల ప్రాంతాల్లో ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ఆయన కోరారు.

సంస్కృతి సంప్రదాయాలను మరవొద్దు



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

చేవెళ్ల: మన సంస్కృతి సంప్రదాయాలను మరువకూడదని కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 22న జరిగే గోల్కొండ శ్రీశ్రీశ్రీ జగదాంబిక అమ్మవారికి సమర్పించే మొదటి బోనం చేవెళ్ల శ్రీలక్ష్మి వెంకటేశ్వర కుమ్మరి సంఘం తరఫున తీసుకువెళ్లాలని అన్నారు. తరతరాలుగా గోల్కొండ కోటలో కుమ్మరి వాళ్లు అమ్మవారికి మొదటి బోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. కుమ్మరి శాలివాహన సంఘం కుమ్మరి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, అంజయ్య, శవణ్, శ్రీకాంత్, రాఘవేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

నోటు పుస్తకాల పంపిణీ
సర్కార్ బడుల్లో సకల సౌకర్యాలు



పాఠ్యపుస్తకంపైన ముఖ్యమంత్రి మంత్రి బొమ్మలు

కేశంపేట: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అందుకు మన ఊరు-మన బడి కార్యక్రమం నిర్వహిస్తుంది. విద్యార్థులకు పాఠ్యాపుస్తకాలు, యూనిఫాంలను గత విద్యా సంవత్సరం వరకు అందించగా, ప్రస్తుతం నోటు పుస్తకాలను కూడా అందించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఇప్పటికే మండల విద్యాశాఖ ద్వారా విద్యార్థుల వివరాలను సేకరించిన ప్రభుత్వం పాఠ్యాపుస్తకాలు, నోటు పుస్తకాలను మండల విద్యాశాఖకు పంపించింది. అక్కడి నుంచి పాఠశాలలకు చేరాయి. వీటిని దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 20న విద్యాదినోత్సవం రోజున ఇచ్చేందుకు అధికారులు రెడీగా ఉన్నారు.

అన్ని ప్రభుత్వ బడుల్లో..

గతంలో కస్తూర్బా విద్యాలయాల్లోని విద్యార్థినులకు మాత్రమే ప్రభుత్వం నోటు పుస్తకాలను అందించేది. ప్రభుత్వ పాఠశాలు, ఆదర్శ పాఠశాలలు, రెసిడెన్సియల్ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యాపుస్తకాలు, నోటు పుస్తకాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

మండలంలో..

మండలంలోని 29 గ్రామ పంచాయతీల పరిధిలో 31 ప్రాథమిక పాఠశాలలు, 09 ప్రాథమికోన్నత పాఠశాలలు, 08 ఉన్నత పాఠశాలలు, ఒక్కటి మహాత్మజ్యోతిరావుపూలే రెసిడెన్సియల్, ఒక్కటి కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 4279 మంది విద్యార్థులు విద్యాను అభ్యసిస్తున్నారు. వీరిలో 6 నుంచి పదవ తరగతి వరకు సుమారుగా 1700ల మంది ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరందరికి నోటు పుస్తకాలను అందించనుంది.

త్వరలో అందిస్తాం



ప్రభుత్వం 6 నుంచి 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పుస్తకాలతో పాటు నోటు పుస్తకాలను అందించింది. త్వరలోనే విద్యార్థులకు యూనిఫాంతో కలిసి పుస్తకాలను అందిస్తాం.

- మనోహర్, మండల విద్యాధికారి, కేశంపేట

ప్రభుత్వ బడుల్లోనే అన్ని వసతులు



ప్రభుత్వ బడుల్లోనే అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తుంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి. పాఠ్యాపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలను అందిస్తుంది. మధ్యాహ్న భోజనంతో పాటుగా స్నాక్స్‌ను కూడా విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుంది.

- శ్రీనివాససాగర్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు, కేశంపేట